OFFICE OF THE REGISTRAR OF BOOKS,
REGISTERED
12 MAY 1909
MADRAS.

38
1909

Sl no 837
acc no 7451.

శుభమస్తు

శ్రీ వేంకటరమణ సహాయము

యెల్లజనులకు యుపయుక్తంబగునట్టి

శ్రీ వ్యాసులవారిచే రచింపబడిన

విశ్వనిఘంటువు

నియపూర్వ గ్రంథమును

శ్రీ శారదాకటాక్షమువలన

బ్రా॥ శ్రీ సీతారామశాస్త్రులుగారిచే

టీకాతాత్పర్యంబులచే

శ్రీ సీతారామవిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె

ఇచ్ఛాపురం.

మొదటికూర్పు ప్రతులు 1000

1909

వెల 0- 8- 0]   PRICE 0- 8- (

శ్రీ రస్తు.

శ్రీ వేంకటరమణ సహాయః

* * (అవిఘ్నమస్తు శుభమస్తు) * *

విశ్వనిఘంటు ప్రథమ శ్లోక ప్రారంభము

(సారంగ శబ్దభేదాని)

శ్లో॥ చంద్రేపద్మమరాళేచ। చాతకేగజభృంగయోః।
వీణావారిదకందర్ప। చాపదీపేషు సారగః॥

టీక॥ చంద్రే- చంద్రునకున్ను, పద్మ= తామరపద్మములకున్ను, మరాళేచ హంసలకున్ను, చాతకి= చకోరపక్షులకున్ను, గజః= యేనుగులకున్ను భృంగయోః= తుమ్మెదలకున్ను, వీణ= రుద్రవీణలకున్ను, వారిదః= మేఘములకున్ను, కందర్ప= మన్మథునికిన్ని, చాపః= ధనస్సునకున్ను, దీపేషు- ప్రకాశమునకున్ను, సారంగః= సారంగశబ్దము చెల్లును.

క॥ సారంగమురథసారథి సారంగముమ్రాయలేడి సరసీరుహముగ । సారంగమతివయసలుడు సారంగము దంతిచిలుక సలిలమ్ముభూమిగ॥

రాజశబ్ద భేదాని

శ్లో॥ రాజసూర్యేందుఫాలాక్షే। విష్ణువైశ్రవణేన్నృపః।
కాదంబేవృషభశ్శక్రే। సుపర్ణే వారిజస్రగా॥

టీక॥ సూర్య= సూర్యునకున్ను, ఇందు- చంద్రునకున్ను- ఫాలాక్ష- ఈశ్వరునకున్ను- విష్ణు - విష్ణుమూర్తికిన్ని - వైశ్రవణ- కుబేరునకున్ను- న

పః= రాజులకున్ను, కాదంబః-హంసలకున్ను, వృషభః - ఆబోతులకున్ను, శక్రః = దేవేంద్రునికిన్ని, సుపర్ణః = గరుత్మంతునకున్ను, వారిజః = తామరకొలనుకున్ను, రాజశబ్దమునకు చెల్లును,

క॥ రాజనఁగరాజురతిరాజుసురరాజు। ధనదుడరిహరాదులిఁ
బొందుచంద్ర। బింబమునకుగరుడ యంబుజంబులకును రాజశబ్దమం
దృభోజతిలకా॥

హంసశబ్ద భేదాః

శ్లో॥ హంసస్సూర్యాబ్జ జాహంసా। వారాశిర్వారిద స్తథా।
అద్రిర్ద్విరేభ పంకేజ। చంద్రేవారికరంభసః॥

టీక॥ సూర్యా - సూర్యునికిన్ని, అబ్జజః - బ్రహ్మదేవునికిన్ని, హంసః - హంసలకున్ను, వారాశి - సముద్రమునకున్ను, వారిదః - మేఘములకున్ను, అద్రిః - పర్వతములకున్ను, ద్విరేభః - తుమ్మెదలకున్ను, పంకేజ - తామర పువ్వులకున్ను, చెంద్రి - చంద్రునకున్ను. వారికరః - కొలనులకున్ను, అంభసః - నీళకున్ను, అనియీ 12 న్ను, హంసశబ్దమునకు చెల్లును*

సీ॥ అరుణకాంతికమరు అంబుజాంబుజములు గిరులువిహం
గరాజసురలకొప్ప* చంద్రమండలముకు, జలబందువులకునీహం
సశబ్దమండ్రుకంసహరా॥

నీలకంఠ శబ్దభేదాః

నీలకంఠమయూరాశ్చ। స్త్రీహవానీచసన్నగః।
స్త్రోతధరాభ్రినీచ మేహా నీలోత్పలప్రతిబింబకః॥

టీక॥ మయూరః— నెమళ్లకున్ను, గృహావాశీ= పిచ్చుకలకున్ను, పన్నగః పాములకున్ను, గౌరీధరః= ఈశ్వరునకున్ను, అభ్రనిచయః= మేఘసముదాయమునకున్ను= నీలోత్పలః— నల్లకలువలకున్ను, ప్రతిబింబకః= ఒకవస్తువునందు ప్రతిఫలించిన కాంతికిని ఈ7న్నూ నీలకంఠశబ్దమునకు చెల్లును.

గీ॥ నీలకంఠమనగ నీలంబునకు పేరు। నీలకంఠమనగ నిశియు శైశియు* గౌరివిభుడు పిచ్చుకలు సర్పములు నల్లకలువపూలు కారుమొగులూ॥

సారస శబ్ద భేదాని

శ్లో॥ సారసే చాంద్రియె కాంతే నళినే పంకజాకరే।
చాతుర్యవచనావేవ। నీరక్షీరసుధారసః॥

టీక॥ చాంద్రియె కాంతే - వెన్నెల కాంతికిన్ని, నళినే - తామరపన్నములకున్నూ, పంకజాకరే - తామరకొలనులకున్ను, చాతుర్యవచనే - చతురత్వాకరమైనమాటలకున్ను నీరః - మంచినీళ్లకున్ను, క్షీరః - పాలకున్ను, సుధారసః - అమృతమునకున్ను ఈ 7 దున్ను సారసశబ్దమునకు చెల్లునూ॥

గీ॥ సారసంబనంగ సర్వేంద్రియంబులు* సారసంబనంగి సరసిజములు సారసంబనంగ చెంద్రోదయకాంత్తి* సారసంబు యమృతసాగరంబూ॥

అండజ శబ్దభేదాని

శ్లో॥ అండజావిహగాభోగి। గోధిరంగ్పృహంగోధికం।
శుకేషుసరటశ్చైవ పృధురోమశ్చకుకుటః॥

టీక॥ విహగః— పక్షులకున్ను, భోగీ— పాములకున్ను గోధికః= ఉడుములకున్ను గృహగోధికః=బల్లులకున్ను, శుకేషు- చిలుకలకున్ను, సరఠః= తొండలకున్ను. = పృథురోమః=చేపలకున్ను - కుక్కుటః= కోళ్లకున్ను, అనినీ ఈ9న్ని అండజశబ్దమునకు చెల్లును,

క॥ అండజమువిహగభుజగము అండజముపిపీలకంబులా జల
చరముళ్ * తొండలునుమత్స్యకుక్కుట మండజ శబ్దంబనంగ యను
గానుమురారీ* *

సూత శబ్దభేదాని

శ్లో॥ సూతపౌరోహితో దేవో ద్వారదో అశ్వసారథిః।
యానపాత్రాదికోవిద్వాన్ సత్కవిక్రమ పాఠకః ॥

టీక॥ పౌరోహిత= పౌరోహితునకున్ను, దేవః— దేవతలకున్ను, ద్వారదః కొమ్మటేనుగులకున్ను, అశ్వసారథిః,- గుర్రపుసవారికిన్ని, యానపాత్రాదికః- వాడనడిపెసరంగులకున్ను, విద్వాన్ = విద్వాంసులకున్ను, సత్కవిః= గొప్ప కవీశ్వరులకున్ను, క్రతుపాఠకః= సంగీతవిద్యచెప్పెవారికిన్ని, అనినీ ఈదిన్ని సూతశబ్దమునకు చెల్లును,

గీ॥ సూతశబ్దమయ్యె సురలుతాపసులకు * పండితునకుకవికి
పాటకునకునావగడుపువాని కీవిదమున పేర్లు కవులకెల్ల
భద్రగజమునకును॥

(ఖేటక శబ్దభేదాని)

శ్లో॥ ఖేటకోమేఘచందార్కో సమీరాః పక్షిరాక్షసః।
తారాగ్రహద్యుతిశ్చైవా చ్ఛత్రింశతోకటివిర్ణరః ॥

టీక॥ మేఘః= మేఘములకున్ను, చంద్ర- చెంద్రునకున్ను, అర్క—సూర్యునకున్ను, సమీరః వాయూవునకున్ను, శకుః= పక్షులకున్ను రాక్షసః=దానవులకున్ను, తారః= చుక్కలకున్ను, గ్రహాః— నవగ్రహంబులకున్ను, విద్యుతిః= మెరుపుబాయకున్న, ద్వాత్రింశత్కోటినిర్జరః— ముప్పదిమూడుకోట్లదేవతలకున్ను, ఈ10న్ని ఖేటకశబ్దమునకు చెల్లును

ఉ॥ ఆటకమింద్రచాపమును ఆసురవర్గముపక్షిజాతులుం *
ఖేటకమెన్నవిద్యుతియు ఖేచరముఖ్యులు తారసూర్యముక్కోటిసురుల్ *మునీశ్వరులు ఘోటకముల్ రిపువర్గమెన్నగా* ఖేటకశబ్దమందురు గజేంద్రఘణాఘణి భూషసన్నుతా॥

(నిర్జీవ శబ్దభేదాని)

శ్లో॥ నిర్జీవోయాన పాత్రంతు భేరీదుందుభిభైరవః ।
ఘటపటాద్యాయుధంచైవాశింజినీ ఘటితారవః ॥

టీక॥ నిర్జీవః - నిర్జీవశబ్దము యానపాత్రంతు - నావకున్ను భేరిః - రణభేరికిన్ని, దుందుభిభైరవః - మద్దెలమొదలయ్నివాయిద్యములకున్ను, ఘటః - కుండలకున్న, పటః - వస్త్రములకున్ను, ఆయుధః - బత్తీసుఆయుధములకున్ను, శింజినీ - ధనస్సుకున్ను, ఘటితారవః- సొమ్ములుమొదలయిన తాకుడుశబ్దమునకున్ను, యీ 8దిన్ని నిర్జీవశబ్దమునకుచెల్లును.

క॥ నావకువాయుద్యమునకు । శ్రీవిభవములకును విగ్రహానిత్తరువులకున్* భావింపన్నాయుధమ్ములకు మానితనిర్జీవశబ్దమనగాబరగున్॥

(కాకోదర శబ్దభేదాని)

శ్లో॥ కాకోధరః కాకఘూకౌ యాతుధానా భ్రసంఘయోః।
పన్నగేశక్రౌంచపద కాకోధర సువాచకః॥

టీక॥ కాకః = కాకమునకున్ను, ఘూకః = బండిగూబకున్ను, యాతుధానః = రాక్షసులకు, అభ్రసంఘః = మేఘసమూహములకున్ను, పన్నగః = పాములకున్ను, ఈశః = ఈశ్వరునకున్ను క్రౌంచపద = చక్రవాకపక్షులకున్ను, సువాచకః = లెస్సయినమాటలకున్ను, యీ8టిన్ని కాకోదరశబ్దమునకు చెల్లును,

క॥ కాకముఫణిమర్కటమును కాకముగృధ్రంబు మొసలిక ఘూకరముల్ * కాకముతిమిరతుపారము కాకోదరశబ్దమనగ కంజదళాక్షా॥

(నిరాకార శబ్దభేదాని)

శ్లో॥ నిరాకారం తరిక్షంతు విష్ణుప్రేమవ్రుమాపతిః।
మారుతంమన్మథావేశం నిరాకారప్రముచ్ఛతే॥

టీక॥ నిరాకారః - నిరాకారశబ్దము అంతరిక్షంతు - అంతరిక్ష అకాశమునకున్ను, విష్ణుః - శ్రీమహావిష్ణుకున్ను, ప్రేమవలపుకున్ను ఉమాపతిః - ఈశ్వరునకున్ను మారుతః - గాలికిన్ని, మన్మథః మన్మథునికున్ను, అవేశః - ఆవేశానకున్ను, యీ 7డున్ను నిరా5 ల్గును.

క॥ హరిహరులుతత్తజుండును * మరియావేశంబుగాలి మరేణువులున్ * ధరనెన్నగగనమార్గము అరయనిరాకారశబ్ద మసురకులారీ॥

(గజశబ్ద భేదాని)

శ్లో॥ గజచంద్రనిధిత్రాణా గజేంద్రాశ్చ గణాధిపః।
నీరజానీలకంఠశ్చ జాహ్నవీ గుప్తపాదపః॥

టీక॥ గజః గజశబ్దము, చంద్ర— చంద్రుడనకున్ను, నిధిః—సముద్రమునకున్ను, త్రాణా— రెల్లుగడ్డికిన్ని, గజేంద్రా— శ్రేష్ఠమైనయేనుగకున్ను, గణాధిపః— విఘ్నేశ్వరునకున్ను, నీరజః తామరపద్మములకున్ను, నీలకంఠః— ఈశ్వరునకున్ను, జాహ్నవి— గంగానదికిన్ని— గుప్తపాదపః— సర్పమునకున్ను యీ 9 టిన్ని గజశబ్దమునకు చెల్లును.

క॥ గజమనసింధుచంద్రుడు * గజమనగాగంగతుంగ గణపతిశివుడున్ * గజమనగ రెల్లు తంగెడు గజమనగా గజము పాముకమలదళాక్షా॥

(నవనీత శబ్దభేదాని)

శ్లో॥ నవనీతామృతందుగ్ధం। పయోరూపం ఘృతం సుఖం।
శ్రుతిపదక్షీరసారాచ సత్ఫలంచమధుంవ్రిజః॥

టీక॥ నవనీతః - నవనీతశబ్దము అమృతః - అమృతమునకున్ను, దుగ్ధః-పాలకున్ను, పయోరూపః - నూతనమైనవయస్సుకున్ను ఘృతః - నేతికిన్ని, సుఖః - సుమ్మదికిన్ని శ్రుతిశ్పద వేదవచనమునకున్ను, క్షీరసారః- వెన్నకున్ను సత్ఫలః - మంచిఫలాలకున్ను మధుః - తేనెకున్ను, యీ 9 టిన్ని నవనీత శబ్దమునకుచెల్లును

క॥ నవనీతమ్మమృతధారలు నవనీతమువెన్న తేనె నవ యస్సు

నముగ* నవనీతమధురఫలములు జపముబలంబునకు నిట్టిశబ్దంబ య్యెగ॥

(చింతామణి శబ్దభేదాని)

శ్లో॥ చింతాభాస్కరోదేవేంద్రో। ప్సరో దివ్యవిగ్రహః।
స్వర్ణవిద్రుమహుతాశాని విద్యుతీరత్నసన్నిభః॥

టీక॥ చింతామణిః- చింతామణిశబ్దము, భాస్కరః- సూర్యునకున్ను, ఇంద్రః- దేవేంద్రునకున్ను, అప్సరః- దేవతాస్త్రీలకున్ను, దివ్యవిగ్రహః- మంచి విగ్రహములకున్ను, స్వర్ణం- బంగారునకున్ను, విద్రుమః- పగడమునకున్ను హుతాశనః- అగ్నిహోత్రునకున్ను, విద్యుతిః" మెరుపునకున్ను, రత్న" నవరత్నములకున్ను, సన్నిభః" మంచికాంతికిన్ని, యీ10న్ని చింతామణి శబ్దభేదమునకు చెల్లును.

గీ॥ చింతామణి సూర్యేంద్రులు। చింతామణిసోగసుకన్య చెలువపుబొమ్మల్, చింతామణి పగడకనకము। చింతామణిరత్న మెరుపు చెలువుగ కృష్ణా॥

క॥ చింతామణిపసుపందురు చింతామణిరావి రేఖచిల్లరస రుచుల్* చింతామణిరసగంధము చింతామణి తానరాయి శ్రీహరి పేరుగ॥

(ఘటశబ్దభేదాని)

శ్లో॥ ఘటాంతరికుంభవనో కరీంద్రశ్యైక శేఖరః।
జలాత్కుంభావగ్నిశిఖా తప్త పాత్రతపోవనః॥

టీక॥ ఘటః - ఘటశబ్దము అంతరిక్షః - ఆకాశమునకున్ను, పవనః - వాయువునకున్ను, కరీంద్రః - యేనుగునకున్ను, కళేబరః - శరీరమునకున్ను, జలకుంభః - నీళ్లకుండకున్ను. అగ్నిశిఖా - అగ్నిజ్వాలకున్ను, తప్తపాత్రః - వుడుకుతూయున్న కుండకున్ను, తపోవనః - ఋషులఆశ్రమములకున్ను, యీ 8దిన్ని ఘటశబ్దమునకు చెల్లును.

గీ॥ ఘటమనగవటసమూహముఘటమన మత్తేభమ్మునకుకుంభ దర్పనకుణ* ఘటమనగతపోవనముకు ఘటమునకీ భువిని జెల్లు పద్మదళాక్షా॥

(భవశబ్ద భేదాని)

శ్లో॥ భవోశిశుర్వోజన్మ ఉద్భవో ధాతమారుతః।
హరిఅజో హరిహరేంద్రా ప్రద్యుమ్నంచ ప్రబుద్బుదః॥

టీక॥ శిశుఃవోజన్మ - పిల్లవాళ్లజన్మమున్ను, వుద్భవః - పుట్టుటకున్ను ధాతః - కడగబడ్డ వాటికిన్ని, మారుతః - గాలికిన్ని హరి - విష్ణుకున్ను అజః - బ్రంహ్మకున్ను, హర - శివునకున్ను హరి -యమునకున్ను, ఇంద్రః ఇంద్రునకున్ను, ప్రద్యుమ్న, - మన్మధునకున్ను, ప్రభుద్బుధః - నీటిబుగ్గకున్ను యీ 10న్ని భవశబ్దమునకు చెల్లును

క॥ భవమనపుట్టువుగిట్టువు భవమనసంసారమన్యభాగంబుల కుణ* భవమన పశువగు శిశువగుభవమనగాలియును వానపాపవినాశా॥

(కవిశబ్ద భేదాః)

శ్లో॥ కవిఃకరకరాశుక్రో దేవవేద్యో దివాకరః।
కవిన్నరః కల్పవృక్షో సవ్యసాచి సత్తమః॥

టీక॥ కవిః= బృహస్పతికిన్ని, కరః= చేతులకున్ను, కరో= చెయ్యడమునకున్ను, శుక్రః= శుక్రునకున్ను, దేవవైద్యో- ధన్వంత్రికిన్ని, దివాకరః= సూర్యునకున్ను, కవిర్నరః= కవీశ్వరునకున్ను, కల్పవృక్ష కల్పవృక్షమునకున్ను, సవ్యసాచిః-అర్జుననకున్ను, అభ్రః - మేఘముల కున్ను, యీ 9టిన్ని కవిశబ్దమునకు చెల్లును

క॥ కవియనగాధ్రువసుతునకు। కవికికవీశ్వరునికమరురాజులకొప్పున్। ధవళాంగునకునుబేరగు।భువి కవిరాజండ్రుకవితపుంగవులెల్లన్॥

(ధారాధరశబ్దభేదాని)

శ్లో॥ ధారాధరకులాద్రీణాం దిక్కరీంద్రనిలాయచ।
కుబేరరోద్రివిటపీ సంవృతోసత్కులాయచః॥

టీక॥ ధారాధరే- మేఘములకున్ను, కులాద్రీ- సప్తకులపర్వతములకున్ను జితే- జయించడమునకున్ను, కరి= యేనుగుకున్ను, యింద్రః- యింద్రునకున్ను అనిలా= గాలికిన్ని, చరః= చెరించేవాటికిన్ని, కుభేరః= కుభేరునకున్ను, రోద్రః- కోపమునకున్ను, విటపీ= అరణ్యమునకున్ను, సంవృతః = కూడుకోవడమునకున్ను, సత్కులాయచ-సత్కులమునకున్ను, యీ 10న్ని ధారాధరశబ్దమునకు చెల్లును.

క॥ దారాధరశబ్దంబగు మారుతమును వర్షధారమంచనబరగున్* ఘోరగిరివసతక్షాధారంబులకివియు పేళ్లు దానవవైరీ

* * * * *
* * * *

మేఘశబ్దభేదః

శ్లో॥ మేఘఃకర్ణముఘూన్యాస్త్రం నీరజౌనింద్రచాపకః।
ముస్తుచక్షుత్రిమూలాచా దధీక్షీరఘృతాంభసః॥

టీక॥ మధుపర్కః - స్నానముకుముందుధరించే బట్టకున్ను - మధుయుక్తనీరజః- మకరందముతోయున్న తామరపద్మములకున్ను। ఇంద్రచాపః - ఇంద్ర ధనస్సుకున్ను, యిక్షుః చెఱుః- చెరుకుకంటికిన్ని - త్రిమూలే - కందమూలాదులకున్ను, దధీ - పెరుగుకున్ను, క్షీరః — పాలకున్ను ఘృతః — నేతికిన్ని అంభసః - గంగకున్ను,యీ 12న్ని మధుశబ్దమునకు చెల్లును.।

గీ॥ మధుపంబుల్ మధుపర్కము స్మధురమున్ మంత్రంబుదంత్రంబుకున్ మధులేమాంసముయిక్షుఖండరసమున్ మత్తేభమ్మున్ పద్మమున్ మధుక్షీరంబులుయిప్పపుష్పఫలమున్ మందారతోయంబులున్ మధుసారంబనిబ్రస్తుతింతురుగదా మందారభూజంభరుల్॥

(కిరాతక శబ్దభేదః)

శ్లో॥ కిరాతః కింశుకఃకాష్టో దండకారణ్య వాసికః!
ఘృతవ్యాకులతప్తాచ శిద్ధికాచి స్మయాతథా॥

టీక॥ కింశుకః= చకోరపక్షికిన్ని,కాష్టః- కర్రలకున్ను, దండ కారణ్యవాసికః = అరణ్యమున నుండువారికిన్ని,ఘృతః- నేతికిన్ని వ్యాకులః- వ్యాకులమునకున్ను, తప్తావ- వుడుకుతూయున్న వాటికిన్ని, శిద్ధికా = భస్మీభూతమైనవాటికిన్ని చిస్మయాతథా — కట్టులో విడచేవాటికిన్ని, యీ9దిన్ని కిరాతక శబ్దమునకు చెల్లును.

చ॥ పరులతిక్రూరచిత్తులకు పాపకలాపునకున్। విరాళిబోధరునకు మోదకర్రకును దైత్యులకున్। భయదబాహకంబుకున్ వి

మలకుకాననంబులకు విద్యుతికిఁ। బరిమార్చువానికిఁ। అరయ కిరాతశబ్దమిది అంబుజలోచన యిందిరాధిపా॥

(కలకంఠ శబ్దభేదః)

శ్లో॥ కలకంఠః కేకివర్గో మృధంగో వీణానాదయోః।
అంగనాసుస్వరంచైవా వేణునాదంచభూతికః॥

టీక॥ కేకివర్గః- నెమళ్లసరసధ్వనులకున్ను, మృదంగో- మృదంగధ్వనికి న్ని, వీణానాదయో- వీణారవానకున్ను, అంగనాసుస్వరంచైవా- స్త్రీకంఠ నాదములకున్ను, వేణునాదంచ- పిల్లనగ్రోవపాటకున్ను, భూతికః- వేమ ంగలకున్ను, కలకంఠశబ్దమునకు చెల్లును.

క॥ కలకంఠమునెమలిధ్వని। కలకంఠమృదంగరవము కుంభి నివీణా। కలకంఠకవికి స్వరమును। కలకంఠమువేణువేమకుంజరవ రదా॥

ఇది॥ నానార్థ విశ్వ నిఘంటౌ
సకలార్థసారసంగ్రహాపరిక్షే
శ బ్దా ర్థ ని ర్ణ యః
యేకశబ్ద ప్రయోగః
ప్రథమస్సర్గః
సంపూర్ణము.

క॥ యీవిశ్వనిఘంటువ్వారు భావంబుగచదివిరేని పండితుల- సభ భావించిప్రస్తుతింతురు। శ్రీవిభకృపచాత శబ్దశీలుండగుయ గుఁ॥

శ్రీరస్తు.

శ్రీ వేంకటరమణ సహాయః

* * * (అవిఘ్నమస్తు శుభమస్తు) * * *

—(ద్వితీయాశ్వాస ప్రారంభము.)—

(శివశబ్ద భేదః)

శ్లో॥ శివశ్శుభాకరం విష్ణు వివాహో పావకస్తథా।
చంద్రశేఖరగీర్వాణో పర్వకాలమహోత్సవః॥

టీక॥ శుభాకరః - శుభప్రయోజనములకున్ను, విష్ణుః - శ్రీమహావిష్ణువుకున్ను, వివాహ - వివాహములకున్ను‘ పావకః - అగ్నిహోత్రానకున్ను, చంద్రశేఖరః శివునకున్ను, గీర్వాణాః - దేవతులకున్ను, పర్వకాలః- పండుగదినములకున్ను, మహోత్సవః - సంభ్రమములకున్ను, యీ 8 మిదిన్ని శివశబ్దమునకు చెల్లును

క॥ శివమనగవిష్ణుశుభమును। శివమనగాగౌరివాణి విరికిని చేరా।శివమనగశివుడనంబడు। కలికిబృహస్పతికిపేళ్లు కలియసురారీ॥

(దేవశబ్ద భేదః)

శ్లో॥ దేవదేవనరేంద్రాణాం యష్టదిక్పాలకఃకవి॥
గురోర్విష్ణు మహాదేవో సన్మునీబుధరాజఋషిః॥

టీక॥ దేవః- దేవతులకున్ను, నరేంద్రః- రాజులకున్ను ।యష్టదిక్పాలకః

అష్టదిక్పాలకులకున్ను, కవిః= కవీశ్వరులకున్ను, గురోః- ఆచార్యులకున్ను, విష్ణు. శ్రీమహావిష్ణువునకున్ను, మహాదేవః- శివునకున్ను సన్మునిః సన్మునులకున్ను బుధః- పెద్దలకున్ను రాజఋషిః- రాజయోగులకున్ను యీ 10 [illegible] శబ్దానకు చెల్లును.

చ॥ హరిహరులింద్రచంద్రములు మహామునులు [illegible]
గవోత్తముల్ గురులకు దేవ పాఠకులకున్। రతిరా [illegible]
కున్। విరివిగ రాజుముఖ్యులకు దేవయనన్ చెలువొందుధా॥ [illegible]
పురహరవీరశంకర ప్రభూసనకాదిమునీంద్రవందితా॥

(భావ*శబ్ద భేదః)

శ్లో॥ భావజోద్భవనారీణాం ప్రద్యుమ్నో ప్రీతిమానసః।
ఆవేశావనలంభూతో వాతభుక్ వాహినీసదా॥

టీక॥ ఉద్భవః - పుట్టువుకున్ను, నారీణాం; స్త్రీలకున్ను, ప్రద్యుమ్నః మన్మథునకున్ను, ప్రీతిః - ప్రేమకున్ను, మానసః — మనస్సుకున్ను, ఆవేశః పిశాచములకున్ను, అనలః -అగ్నిహోత్రానకున్ను, భూతః - భూతరాక్షసుల కున్ను, వాతభుక్ — పాములకున్ను, వాహినీ - సైన్యానకున్ను, యీ10ని భావశబ్దమునకు చెల్లును.

గీ॥ భావజంబనంగ భావంబుజీవంబు। మరుడుఅగ్నిహోత్రము నకుమరియు। భూతగణములకును పుట్టుకును పేరు రజతగిరినివాస భుజగభూషా॥

(కిరీటశబ్ద భేదః)

శ్లో॥ కిరీటగజకంఠీరా మహిషం మేషభల్లుకః।
ఫల్గునో భూషణంచైవా కిరీటంచక్రముచ్ఛ్యతే॥

టీక॥ గజః=యేనుగుకున్ను. కంఠీరవః= సింహముకున్ను, మహిషః— గే, దెపోతుకున్ను, మేషః= మేకపోతుకున్ను, భల్లూకః= యెలుగుబంటికిన్ని ఫల్గునః— అర్జునునకున్ను = భూషణః— అలంకారమునకున్ను, కిరీటః=కిరీటముకున్ను, చక్రః=చక్రముకున్ను, అనని 7న్ను కిరీటశబ్దమునకు చెల్లును.

చ॥ కరినరసింహమాహిషము మేకలకున్ ధర యెలుగుబంటికిన్ బరుపడిసవ్యసాచికిని భవ్యతరంబగుభూషణంబుకున్ నరులలో
సుందరాంగునకు సంచితవీధికిమేఘువం క్తికిన్ ధరణికిరీటశబ్దమున
దైవతరార్యనిధాన శేఖరా॥

(యోగశబ్ద భేదః)

శ్లో॥ యోగయోగీంద్రలగ్నంచా ముహూర్తేం నిముషంభ
వేత్। అద్రుష్టైశ్వర్యలబ్ధంచా తాపసారణ్యవాసితః॥

టీక॥ యోగీంద్రః - యోగపుంగవులకున్ను, లగ్నః — వివాహలగ్నములకున్ను, ముహూర్తః - ముహూర్తములకున్ను, నిముషః - రెప్పపాటుకున్ను, అదృష్టః - కర్మముకున్ను, అష్టైశ్వర్యః - అష్టభోగములకున్ను తాపసః — తపశ్శాలులకున్ను, అరణ్యవాసితః — వనవాసులకున్ను, యీ 8 మిదిన్ని యోగశబ్దమునకు చెల్లును.

మ॥ యోగమసంగపృష్టమును యున్నతసౌఖ్యములర్థలాభ
ము న్ త్యాగముమంత్రవిద్యకు వరితంబుకుపర్వదినంబులెన్నగా
యోగులకున్మునీవరితుల కొక్క భిదానము లైచలంగు భూభాగము
నంను పండితసభాంతరశీమలవర్ననియ్యమై॥

ఆహారశబ్దభేదః

శ్లో॥ ఆహారమన్నభుక్తంచా జంఝూవాతమహారవః।
వార్ధినినదాభ్రఘోషంచా శంఖనాదాద్రికషిణతః॥

టీక॥ అన్నభుక్తః" అన్నంభోజనం కూడుమునకున్ను, జంఝూవాతః" సుడి-గాలికిన్ని, మహారవః గొప్పధ్వనికిన్ని, వార్ధినినదః" సముద్రఘోషకున్ను, అభ్రఘోషః" మేఘధ్వనికిన్ని" శంఖనాదః" శంఖ, ధ్వనికిన్ని, అద్రికషిణత," పర్వతనాదములకున్ను, యీ9దిన్ని ఆహారశబ్దమునకు చెలును.

చ॥ యగునునభోరవంబునకు దగ్రతకోపముకొక్క పేర్చిటస్
జగతినిధూమ్రగాలికిని జంబుగనెన్న సముద్రఘోషకున్ మిగులగ
మేఘగర్జనకు మిక్కటమౌసమరంబుకెన్నగా నగునునహారశబ్ద
మునసద్భుత భీషణనాగభూషణా॥

విహారశబ్దభేదః

శ్లో॥ విహారభ్రమణంచైవా యానపాత్రానిలోతథా,
మహాభ్రంచమహీజంచ ఝురిజ్జీవమహార్ణవః॥

టీక॥ భ్రమణః — చరించడానకున్ను, యానపాత్రా - నావకున్ను, అనిలః - గాలికిన్ని, మహాఅభ్రః — గొప్పమేఘములకున్ను, మహీజః - వృక్షమునకున్ను, ఝురీ ప9వాహమునకు. జీవః = జీవముకున్ను, మహార్ణవః సముద్రమునకున్ను, యీ 9విన్ని విహారశబ్దమునకుచెల్లును.

క॥ కరువలికిమేఘపంక్తికి। మరినీటచరించు భుజగమత్స్యంబులకున్। కరియశ్వసమితికీవే। రరయగవతిఁంచునంద్రు రజతగిరీశా॥

(హాటకశబ్ద భేదః)

శ్లో॥ హాటకస్వర్ణలోహంచ పాషాణంచగిరివ్రజః।
దారుమృత్తికతాంబ్రంచ రూపహేమంచదుశ్వదుః॥

టీక॥ స్వర్ణః= బంగారమున్ను, లోహః= పంచలోహములున్ను పాషాణః— రాళ్లకున్ను, గిరివ్రజః= పర్వతశిఖరములకున్ను, దారుః= కర్రలకున్ను, మృత్తికః= మంటికిన్ని, తామ్రః— రాగికిన్ని, రూపహేమ= రాకి బంగారమునకున్ను, దుశ్వదుః= హరిదళమున్ను, యీ 9ది హాటకశబ్దము నకు చెల్లును.

ఆ. వె॥ కనకమునకు మృత్తికాపర్వతములకు। ముచ్చబంగరంబు ముఖ్యరాగి। తాంబ్రిలోహయినుము దారువు పాషాణ। హరిదళంబు జెల్లుహాటకంబు॥

(హరిశబ్ద భేదః)

శ్లో॥ హరిసూర్యేంద్రపంచాశ్యో తురగః ప్లవగపన్నగః
మండూకహరిణపోతశ్చ విష్ణుర్యమనిశాకరః॥

టీక॥ సూర్యః- సూర్యునకున్ను, ఇంద్రః - ఇంద్రునకున్ను, పంచాశ్యః- సింహమునకున్ను, తురగః - గుఱ్ఱమున్ను, ప్లవగః- కోతికిన్ని, పన్నగః - సర్పమున్ను, మండూకః - కప్పయున్ను, హరిణపోతః-లేడిపిల్లయున్ను

విష్ణుః విష్ణుదేవునకున్ను యమః - యమునకున్ను, నిశాకరః- చంద్రునకున్ను, యీలొమ్మిది హరిశబ్దమునకు చెల్లును.

క॥ హరియనగ నింద్రసూర్యులు। హరిగుఱ్ఱము పాముకప్ప హరివిష్ణువగుఁ। హరియముడు లేడికోతియు। హరిసింహముచంద్రుడంద్రు యీయీయెడలఁ॥

(అపరంజిశబ్ద భేదః)

శ్లో॥ అపరంజికనకగర్భంచ తప్తహేమతటిల్లతః।
ఖద్యోతభాస్కరంచైవ షోడశకళచంద్రికః॥

టీ॥ కనకగర్భః— బ్రహ్మదేవునకున్ను, తప్తహేమః = పుటము వేసినబంగారునకున్ను తటిల్లతః = మెరుపుతీగెకున్ను, ఖద్యోతః = మెరుగుడుపురుగుకున్ను, భాస్కరః = సూర్యునకున్ను, షోడశకళ చంద్రికః- పదియారుకళలతో నున్న వెన్నెలకున్ను, యీ7ను అపరంజిశబ్దమునకు చెల్లును.

చ॥ జగతినిసూర్యకాంతికి నిజంబుగవిద్యుతికొప్పనొప్పగా। పగడపుతీగెకున్నరియు బంగరుగర్భుడు తప్తహేమమున్। ఖగములపాలగుమ్మకు ప్రకాసితపౌర్ణమినాటి చంద్రుకున్। సగునపరంజిశబ్దమునునాకజటాధర పార్వతీశ్వరా॥

అఘోరశబ్ద భేదః

శ్లో॥ అఘోరమనలంగరళం జంఝూవాతమహారవః।
ప్రళయంకలహంచైవ నిఘాతాంబుధిఘోషితః॥

టీక॥ అనలః-అగ్నిహోత్రమునకున్ను - గరళః - విషమునున్ను, జంఝూవాతః-సుడిగాలికిన్ని, మహారవః- గొప్పశబ్దమునకున్ను, ప్రళయః- పెరి

క్షయకాలమునకున్ను, కలహః-యుద్ధమునకున్ను, నిర్ఘాతః పిడుగునకున్ను, అంబుధిఘోషితః - సముద్రఘోషమునకున్ను, యీ 8ది అఘోర శబ్దమునకు చెల్లును.

ఆ. వె॥ ఘోరమనగనగ్ని క్షత్త్రిమయత్నముల్। యాలమునకుప్రళయకాలమునకు। వాయురవముపిడుగు వార్ధిశబ్దంబుకుజనునునంద్రుబాలచంద్రహారి॥

(గౌరవ శబ్దభేదః)

శ్లో॥ గౌరవంకాలకూటంచ పావకంభద్రపీఠయోః।
అరుణంపీతమూలంచ గౌరవంచభవేత్తథా॥

టీక॥ కాలకూటః - విషమునకున్ను పావకః - అగ్నిహోత్రునకున్ను, భద్రపీఠయోః- శోభస్కరమైన సింహాసనమునకున్ను, అరుణః - యెరుపుకాంతికిన్ని, పీతమూలః -పసవుకొమ్మునకున్ను యీ 6ను గౌరవశబ్దమునకు చెల్లును.

ఆ. వె॥ గరళమునకునగ్ని కిరణములకు వేరు। భద్రపీఠమునకు భాస్కరునకు। పీతమూలమునకు ప్రియభాషణములకు। గౌరవంబనంగ గరళకంఠ॥

శంకరశబ్దభేదః

శ్లో॥ శంకరశ్శాల్మలీవృక్షో వర్ణసంకరగార్దభః।
స్ఫటికద్యూతిధావళ్యం శంకరశ్చంద్రశేఖరః॥

టీక॥ శాల్మలీవృక్షః= బూరగచెట్టునకున్ను, వర్ణసంకరః=కులముచెడినవానికిన్ని. గార్ధభః— గార్ధభమునకున్ను, స్ఫటికః= స్ఫటికమునకున్ను, ద్యూ

తిః = విభూతికిన్ని, ధావళ్యః = తెలుపునకున్ను = చంద్రశేఖరః - శివునకున్ను, యీ 6 శివశబ్దమునకు చెల్లును.

ఉ॥ కొంకకవర్ణహీనునకు గోవృషభంబులు సంకరంబుకున్। శంకయొకింతలేకనునిజంబుగ బూరుగుచెట్టుకొప్పెడిన్। అంకితలేక శంకరునికౌనువిభూతికి ధావళంబుకున్। శంకరశబ్దమంద్రుగిరి జాహ్నాదయాంబుజబాలభాస్కరా॥

(పవిత్ర శబ్దభేదః)

శ్లో॥ పవిత్రంశోభనంలాభం విష్ణులోకవియచ్చరః।
క్షత్రవిప్రంచ వాణిజ్యం విత్రశంఖోదకస్తథా॥

టీ॥ శోభనః - శుభప్రయోజనములకున్ను, లాభః - లాభప్రాప్తికిన్ని విష్ణులోకః - పరమపదవికిన్ని, వియచ్చరః - దేవతులకున్ను, క్షత్రః - రాజులకున్ను విప్రః - బ్రాంహ్మణులకున్ను, వాణిజ్యః - వ్యాపారముకున్ను, విత్రః - కొడవలికిన్ని, శంఖోదకః - శంఖములోబోసినఉదకమునకున్ను యీ 12 పవిత్రశబ్దమునకు చెల్లును.

చ॥ కరులకుశోభసంబుకు కాంచనవిద్య పదార్థరాసికిన్ పరమపదంబుదేవతులు బ్రాంహ్మణజాతియు రాజవర్గముల్। నరులనుసత్కులాధిపులు నారయశంఖములోనతీర్థముల్। ధరణిపవిత్రశబ్దమున దల్చురుపండితులార్యనాయకా॥

అమోఘశబ్ద భేదః

శ్లో॥ అమోఘవేద ఘోషంచా సత్యవాక్యంచసస్పృహః।

దధిక్షీరమధ్వాజ్యం సత్ఫలో వ్రతచారిణః॥

టీక॥ వేదఘోషం— వేదరవమునకున్ను, సత్యవాక్యం-నిజమైనమాటలకున్ను, సద్వృషం—పుట్టికావడమునకున్ను. దధి, పెరుగునకున్ను: క్షీరః= పాలకున్ను, మధుః— తేనెకున్ను, ఆజ్యం— నేతికిన్ని, సత్ఫలం= మంచిఫలమునకున్ను, వ్రతచారిణః- వ్రతించేశేవానికిన్ని,యీ 10 అమోఘశబ్దము చెల్లును.

చ॥ జగతిని వేదఘోషకు నిజవ్రతసిద్ధికి సత్యబుద్ధికిన్। మిగుల దధీఘృతక్షమసమిష్టిత పక్వఫలంబులంటికి। న్నగునుయమోఘ శబ్దమని నార్యులునెన్నుదురీ ధరిత్రిలో। నగసుతవామభాగ భవనాశగణేశసురేశసన్నుతా॥

(అఖండల శబ్దభేదః)

శ్లో॥ అఖండలౌషధంచైవా వజ్రివజ్రవియద్ధునిః।
నిఘూర్ణతోయభ్రఘోషంచ నభోలోకనదృశ్యతే॥

టీక॥ ఔషధః - ఔషధమునకున్ను, వ్రజః - వజ్రాయుధమునకున్ను -వజ్రి- దేవేంద్రునకున్ను, వియద్ధునిః - ఆకాశగంగకున్ను, నిఘూర్ణతః - పిడుగుకున్న, అభ్రఘోషః- ఉరుమునకున్న, నభోలోకః-ఆకాశలోకమునకున్ను, అదృశ్యతే - అగుపడనివస్తువుకున్ను, యీ 8 ది అఖండలశబ్దమునకు చెల్లును.

ఆ. వె॥ మందులకును దేవమందుభి కింద్రునకు దగంగకభ్రిఘోషమునకు। సురలదొరకునతనితరవాలుకును జెల్లఖండశబ్దమునకు గతశకంఠ॥

(అపారశబ్దభేదః)

శ్లో॥ అపారమనలంగరళం పర్వతారణ్యసాగరాః।
గగనంభూతలంచైవా నిర్గాతంనిస్తులోదకం॥

టీక॥ అనలం= అగ్నిహోత్రానకున్ను, గరళం—విషముకున్ను, పర్వతాః= పర్వతములకున్ను, అరణ్యం= అడవికిన్ని సాగరం సముద్రానకున్ను, గగనం= ఆకాశముకున్ను, భూతలం=భూమికిన్ని, నిర్గాతః— పిడుగుకున్ను, నిస్తులోదకం= మంచి ఉదకముకున్ను యీ10 అపారశబ్దము చెల్లును,

చ॥ జగతినిపర్వతంబులు ప్రజావలినద్రియరణ్యసీమయుర్ణా। త
గనతలంబునన్విషము తప్తమయంబగులోహమెన్నగా। గగన
ముపారలున్ఛవియు గల్గినపెన్నదులెల్లనొక్కటం। యగునుయ
పారశబ్దమున యంబరకేశ సురేశవందితా॥

(యోగశబ్దభేదః)

శ్లో॥ యోగయోగాంబరంలగ్నం ముహూర్తంచరకిల్బిషం
కర్మఫలస్సఫలితం సన్యాసాష్టాంగలక్షణం॥

టీక॥ యోగం—యోగిములకున్ను అంబర = ఆకాశమునకున్ను, లగ్నం లగ్నదియముకున్ను, ముహూర్తః=ముహూర్తములకున్ను చరకిల్బిషః=వర్జములకున్ను కర్మః-అదృష్టమునకున్ను, ఫలః—ఫలముకున్ను అఫల-వ్యర్థముకున్ను సన్యాసః=సన్యశించినవానికిన్ని అష్టాంగలక్షణః=అష్టాంగయోగముకున్ను యీ 8ది యోగశబ్దమునకు చెల్లును.

ఆ. వె॥ కర్మంబులకు యోగధర్మంబులివియు త్తలమునకునుసుజా

సఫలములకును మూహూర్తముసకు వజ్రమునకునొప్పునుబేరు
కోవిదాంత గోత్రురంగ॥

(అనిమిషశబ్ద భేదః)

శ్లో॥ అనిమిషంచవిహాలోకా సురానీకసురేశ్వరః
మృత్యుంజయమునిశ్రేష్ఠా సనిమిషత్వాతపస్వినః॥

టీక॥ విహాలోకక = స్వర్గముకున్ను, సురానీకః = దేవతులకున్ను, అమరేశ్వరః- దేవేంద్రునకున్ను, మృత్యుంజయః శివునకున్ను, మునిశ్రేష్ఠా—మానిముఖ్యునకున్ను అనిమిషః- రెప్పపాటులేనివానికిన్ని, తపస్వినః - తపస్సుజేసేవానికిన్ని, యీ7న్ను అనిమిషశబ్దము చెల్లును.

చ॥ అనిమిషశబ్దజాలముల నంగజుడంగజ సంహారుండు సన్నులును దేవతుల్। ఋషులుమూలవిరాట్టును సభ్రసంఘముల్।
జనులలోరెప్ప పాటునికి జెందినవానికి నొక్కపేరిటన్। దనరును
మేశ్వరా దురితదండధరా ధవళాంగసుందరా॥ ౨౦

(నరశబ్ద భేదః)

శ్లో॥ నరోనారాయణోవిష్ణు। రామకృష్ణధనుంజయః।
కరీణాంమర్కటంచైవా। మహీనాం మానుష స్తథా॥

టీకః నారాయణః = శ్రీమన్నారాయణమూర్తికిన్ని, విష్ణుః = విష్ణుకున్ను, రామః = శ్రీరాములకున్ను, కృష్ణః—కృష్ణమూర్తికిన్ని, ధనంజయః = అర్జునునకున్ను కరిః- యేనుగుకున్ను, మర్కటః = కోతికిన్ని, మహి- భూమికిన్ని, మానుష్యః- మనుష్యునకున్ను, యీ9 నరశబ్దమునకు చెల్లును.

ఆ. వె॥ కరికిమర్కటంబుకగుపేరునొక్కంట। రామకృష్ణయర్జ నామలకును నరుఁడుభూమివిష్ణు నారాయణస్వామి। కగును నరుడనంగ కాలకంఠ॥

గద్య॥ ఇదినానార్థ విశ్వనిఘంటే
యేక శబ్ద ప్రయోగః
సర్వం ద్వితీయస్సర్గః

ఇయ్యది పూర్వకవులచే రచియింపంబడి
కే. కూర్మనాయకులు అండ్ సన్సువారి
స్వదేశీభారతీఆఫీసునందు చక్కగాపరిశీలించి
టీక వ్రాయబడి
శ్రీ శీతారామవిలాస ముద్రాక్షర శాలయందుముద్రింపబడియె

శ్రీ వేంకటరమణా సహాయః

విశ్వనిఘంటు.

తృతీయసర్గప్రారంభము

(శ్రీశబ్ద భేదః)

శ్లో॥ (౧) శ్రీకాత్యాయనీ లక్ష్మీవాగ్దేవీ వైభవస్వధా।
వివాహోత్సవకల్యాణం ఐశ్వర్యం చయకల్మషం॥

టీక॥ శ్రీ- శుభమునను, కాత్యాయనీ- పార్వతికిని, లక్ష్మీ- లక్ష్మీదేవికిని, వాగ్దేవి- సరస్వతికిని, వైభవః=సంపదను, వివాహోత్సవః- పెండ్లిమహోత్సవమునను, కల్యాణం- మంగళపత్రములను, ఐశ్వర్యం=అఖిలైశ్వర్యమును, కల్మషం= కల్మషరహితములను, అను ఈ శ్రీశబ్దమునకు చెల్లును.

క॥ ఈశునిరాణింశియుమరివా। గీశుని సతిక ల్మికొమ్మగీర్వాణాప్తు
రిణే। భాసురసిరులకు పెండ్లికి। శ్రీశబ్దంబందుయువర్వ శ్రీధరముక్తా.

(శ్రీకరశబ్దభేదః)

శ్లో॥ (౨) సువర్ణాంబరభూషంచ రాజాకులసతీమణిః।
ధాతాశ్వాంస్త్రీరత్నంచ నారీణాంచపయోధరః॥

టీక॥ సువర్ణః - బంగారమునను అంబరః - బట్టలనను భూష...

అలంకారమునకును రాజా - రాజులకును కులసతీ మణిః - సత్కులస్త్రీలకును ధాతాశ్వః- తెల్లగుఱ్ఱమునకును, స్త్రీ - స్త్రీలకును, రత్నః - నవరత్నములకును, నారీణాంచపయోధరః- స్త్రీలకుచములకును, యీశ్రీకరశబ్దమునకుజెల్లును.

క॥ శ్రీకరశబ్దంబనగను। నాకసమంబున్న యట్టి యైరావతమున్।
ప్రాకటస్త్రీలకునివే। రేకంబై చెల్లు పార్వతీశమహేశా॥

(చిత్రజశబ్దభేదః)

శ్లో॥ చిత్రజంచిన్మయాకారం ప్రద్యుమ్నంచప్రబోధకః।
కవిత్వాద్వచనశ్చైవా హంకారంబతిరౌద్రకః॥

టీక॥ చిన్మయాకారః- విరాడ్రూపానకును, ప్రద్యుమ్న — మన్మథునకును- ప్రబోధకః— గురుబోధకును, కవిః= కవీశ్వరునకును, వాగ్వచన- ఘగపక్షిణికును, హంకారః - కోపమునకును, రౌద్రః — తీక్ష్ణానకును, యీచిత్రజశబ్దమునకుజెల్లును.

ఉ॥ ఉత్తమరూపవంతునకు వాగ్వనితావచనానురాగ। స
ద్వృత్తగురుత్వవాన్వయ మధువ్రతచిత్రజుడాదిదేవుడున్। మత్తు
గనున్నమానవుని మాటకుమేలగుసత్కవిత్వమున్। చిత్రజశబ్ద
మంమరిల శ్రీకరకంఠ ఉమామహేశ్వరా॥

(మహీజశబ్దభేదః)

శ్లో॥ మహీంధరమహీజంచ సాగరంచసరోవరః।
హేమమౌక్తికరత్నంచ దుస్వధూధ్యుతికీటకః॥

టీక॥ మహీధరః- పర్వతములకును మహీజః—చెట్లుకును సాగరః-సముద్రముకును, సరోవరః- తటాకములకును, హేమః - బంగారముకును, మౌక్తికః ముత్యములకును రత్నః-నవరత్నములకును దుష్వధూ-పుట్టకొక్కుకును ద్యుతికీటకః— ఆరుద్రపురుగుకును యీ 8 మహీజశబ్దమునకు చెల్లును.

చ॥ చెలిమిగసాగరంబులు సమిష్టితచెట్లకుపర్వతాళికిన్।
అగణితరత్నమౌక్తికసహాయత పుత్తడిపుట్టగొక్కుకున్। నగిమ
రియుద్రదామరలు నేరులు ఘోరములైనమార్గముల్। నగునుమ
హీజశబ్దమనసందితురంగ భుజంగకంకణా॥

(పయోధరశబ్దభేదః)

శ్లో॥ తటాకాభ్రనదీతీరా గంగాసాగరగౌతమః।
స్త్రీకుచగ్గోకుచంచైవ దుగ్ధవృక్షప్రముచ్ఛతే॥

టీక॥ తటాకః— కో నేర్లకును, అభ్రః- మేఘములకును, నదీతీరా-ఏటివొడ్డుకును, గంగా - ఆకాశగంగకును. సాగరః = సముద్రమునకును గౌతమః- గోదావరికిని, స్త్రీకుచః- స్త్రీలయొక్కకుచములకును, గోకుచః- గోస్తనాలకును, దుగ్ధవృక్షః= పాలుగలచెట్లకున్ను, యీ 9న్ని పయోధరశబ్దమునకు చెల్లును.

చ॥ కరులును యశ్వసంఘములు కారుమహీపములూష్టపంక్తికిన్। మరియుపశుక్రవ్రజంబులును మానవస్త్రీలు సుధాప్రయుక్తమై। ధరణిజనించు వృక్షములు ధారుణిలోనొకపేరుజెల్లున౯।
ద్రురగఫణాఫణాంకితమహోజ్వల తేజలలాటలోచనా॥

(పయోజశబ్దభేదః)

శ్లో॥ పయోజః పంకజం భాను నవనీతదధీఘృతం।
సుధాకరపియూషంచ తక్రనక్రజలాశయః॥

టీక॥ పంకజః-పద్మములకును భానుః - సూర్యునకున్ను నవనీతః-వెన్నకు దధిః - పెరుగుకును ఘృతః - నేతికిని సుధాకరః—చంద్రునకును పియూషః-అమృతమునకును తక్రః-చల్లకును నక్రః- మొసళ్లకును జలాశయః-చెరువులకును యీ 8న్ని పయోజశబ్దమునకు చెల్లును,

చ॥ సరసిజపంక్తికల్వలు ప్రసన్నతసూర్యుడు చంద్రబింబముల్। మరియుదధీఘృతంబునకు మంచిజలంబుకుచల్లకెన్నగాబరుగును వెన్నకిట్లనుచు పండితులెల్లధరిత్రిలోపలన్। తలంచిరచింతు రెల్లడలతత్త్వనిధాన ప్రధానమందిరా॥

(చరశబ్దభేదః)

శ్లో॥ పక్షీమృగసమీరంచ కీటకంయానపాత్రకః।
భూరజశ్చంద్రసూర్యశ్చ చరశబ్దప్రముచ్యతే॥

టీక॥ పక్షిః- పక్షులకును, మృగః- మృగములకును, సమీరః గాలికిని, కీటకః- పురుగులకున్, యానపాత్రః- నావకును, భూరజః= దూళికిని, చంద్రః= చంద్రునకును, సూర్యః- సూర్యునకును, యీ 8 చరశబ్దము నకు చెల్లును.

క॥ కరువలికి కీటకములకు। మరిచంద్రార్కులకు మేఘమండలమునకున్ ।ధరణీపరాగమునకు। చరశబ్దంబంద్రు బాలచంద్రకిరీటా॥

(అచరశబ్దభేదః)

శ్లో॥ అచరాలయవిఘ్నంచ వాపీకూపతటాకకాః।
గృహాలోహఘటాశ్చైవ ధరిత్రీధరణీధరః॥

టీ॥ అచరాః-దేవాలయములకును విఘ్నః-విఘ్నములకును వాపి- నడత టాములకును కూప-నూతులకును తటాకః-కోనేరులకును గృహః-ఇండ్లకును లోహ- పంచలోహములకును ఘటః-కుండలకును ధరిత్రి- భూమికిని ధరణీధరః పర్వతములకును యీ 9ని అచరశబ్దము నడచెల్లును.

ఆ. వె॥ అచరశబ్దము నగరజతంపుటిల్లును। గుళ్లుగోపురములు కుధరములును। నడతటాకనూతులకు శబ్దము చెల్లు। నంద్రపుజగిడదే శనంబ కేశ॥

గద్య॥ ఇదినానార్థ విశ్వనిఘంటే
మేకశబ్దప్రయోగః.
సర్వం తృతీయసర్గః

క॥ ఈవిశ్వనిఘంటువెవరు భావంబునజదివి రేనిపండితులవనిర్।
భావించిప్రస్తుతింతురు। శ్రీవిభువుకృపచేత శబ్దశీలురగుచున్॥

శ్రీ వేంకటరమణసహాయః

-(విశ్వనిఘంటు)-

చతుర్థసర్గ ప్రారంభము

(భద్రశబ్దభేదః)

శ్లో॥ భద్రంభద్రేభమాంగళ్యే కీరయోర్భద్రపీఠయోః।
సమాఖ్యే పాదరే నార్యాం పద్మా నారాయణేశ్వరః॥

టీక॥ భద్రః = మంగళపరీక్షములకును, భద్రేభః యేనుగులకును, మాంగళ్యే - శుభములకును, కీరయోః = చిలుకలకును, భద్రపీఠయోః - సింహాసనములకును, పాదరే - పాదరసములకును, నారీ స్త్రీలకున్ను, పద్మా = పద్మములకున్ను, నారాయణః = విష్ణువునకు, యీశ్వరః - శివునకును, యీ 9న్ని భద్రశబ్దమునకు చెల్లును.

(ఖేచరశబ్దభేదః)

శ్లో॥ వైనతేయః పక్షిమేఘూ సమీరః శ్శశిభానునా।
గ్రహా తారకాభ్రనిర్ఘోషా అసురామరఖేచరః॥

టీక॥ వైనతేయః-గరుత్మంతునకును పక్షిః-పక్షులకును మేఘః-మేఘములకున్ను సమీరః-గాలికిన్ని శశి -చంద్రునకును, భానుః- సూర్యునకున్ను గ్రహా-నవగ్రహములకును, తారా-చుక్కలకును, అభ్రనిర్ఘోషో-వురుములకును అసురా- రాక్షసులకును అమరా-దేవతలకును యీ ఖేచరశబ్దమునకు చెల్లును.

(ధారాశబ్ద భేదః)

శ్లో॥ ప్రియాణేజవయానేచ ఝుకీనాంనిగణతోదకే।
వర్షణభాషణగాంభీర్యే ధారాశబ్దప్రకీర్తితః॥

టీక॥ ప్రియాణః= ప్రియాణమునన, జవ= వేగమునున, యాన– న డకయున్ను, ఝురీ = ప్రివాహమునున, నిగణతోదకః = పారిననీళ్లకున, వర్షణ= వర్షణమునను, భాషణః– మాటలకును, గాంభీర్య= గాంభీర్యము కును, యీశి, ధారశబ్దమునకు చెల్లును.

(రామశబ్దభేదః)

శ్లో॥ జామదగ్నీ రాఘవేయా కాళిందీభేదనోఝురీ।
స్వరూపంచస్వయోషంచ రంహాయోశ్చశుకాదయః।

టీక॥ జామదగ్నీ= పరుశరాములకును, రాఘవేయా = రఘురాములకు న, కాళిందీభేదనః= బలరాములకును, ఝురీ= కొండ ఝురులకును, స్వ రూపే= చక్కదనమును‌న్ను= స్వయోషః=తనభార్యకున్ను, శుకాదయం= చిలుకలు మొదలగువానికిని, యీశిన్ని రామశబ్దమునకు చెల్లును.

(జలజాతశబ్దభేదః)

శ్లో॥ పద్మేందీవరకల్హార అంబుసూనేషుమత్స్యపః।
ఇత్యాదిజలజంతూనాం జలజాతప్రహోచకః॥

టీక॥ పద్మ-పద్మములకును యిందీవరః-నల్లకలువలకును కల్హార- యఱ్ఱకలువలకును అంబునూనః- పద్మములకును మచ్చరః- సెద్దచేపలకును- యిత్యాదీజలజంతూనాం –ఉదకములో నుత్పత్తియయ్యె జలజంతువులన్నిటికి నిజలజాత ప్రకీర్తితః జలజాతశబ్దమునకు చెల్లును,

(ఖగశబ్దభేదః)

శ్లో॥ ఖగచంద్రార్కపక్షీణాం వైనతేయాదియండజః।
అథ్రిసిలాప్సరోదేవా మునిబ్రహ్మర్షిణోద్భవః॥

టీక॥ చంద్రః-చంద్రునకును అర్కః- సూర్యునకును పక్షిః -పక్షులకును వైనతేయాది గరుత్మంతు మొదలైన అండజః-గ్రుడ్లంగో పుట్టినవాటికిని అప్సరః=అప్సరసలకును దేవః-దేవతులకును మునిః-మునీశ్వరులకును, బ్రహ్మర్షిణోద్భవః- బ్రహ్మఋషులకుపుట్టినవానికి యీ9 ఖగశబ్దమునకు చెల్లును.

(ఉరగశబ్దభేదః)

శ్లో॥ ఉరగేశిశుహోవాయు భుజంగోదీర్ఘమత్స్యపః।
యిందీవరజలూకాయాం భీతిదైత్యేషురుగ్మయోః॥

టీక॥ శిశుహో= శిశుహత్యకు వాయు= గాలికిని, భుజంగః= పామును దీర్ఘమత్స్యః= పెద్దచేపలకును, శ్రీ= సంపత్కరానకు యిందీవర=పద్మములకు, జలూకా= జలగలకును, భీతి= భయానకును- దైత్యేషు- దైత్యులకున్ను రుగ్మయోః- రోగికిన్ని, యీ12 ఉరగశబ్దమునకు చెల్లును.

(ధారాశబ్దభేదః)

శ్లో॥ ధారాధరోకులాద్రీణాం జత్కరీంద్రానిలాశరః।
భుజంగాధిపతిర్వ్యాజే ఆదిశూర్త్వాంబుకేసదా॥

టీక॥ ధారాధరః- మేఘములకును కులాద్రి సప్తకులపర్వతములకును జితే- జయించేడముకును, కరి= ఏనుగుకును ఇంద్రా= ఇంద్రునకును అనిలా- గాలికిని శరః- బాణములకును భుజంగాదిపః= ఆదిశేషువుకును,

[illegible], నాలుగుకాళ్లజంతువులకును, కూర్మః - తాబేళ్లకును, అంబుః - జలములకును, ఈపదిన్ని ధారశబ్దమునకు చెల్లును,

(చిరాయుశ్శబ్దభేదః)

శ్లో॥ చిరాయుశ్శాల్మలీకాక ఘూకమత్స్యవిహంగమాః।

టీక॥ శాల్మలీ = బూరుగుచెట్టునకును, కాకా - కాకికిని, ఘూకః - బండిగూబకును, మత్స్యాః - మత్స్యములకును, విహంగమాః - పక్షులకును, యీయాఱిన్ని చిరాయుశ్శబ్దమునకు చెల్లును,

(విషధరశబ్దభేదః)

శ్లో॥ విషధరాభ్రగౌరీశ శేషకాసారవారధిః॥

టీక॥ అభ్రః - మేఘములకును, గౌరీశః - ఈశ్వరునికిని, శేషా - శేషువులకును; కాసార - కొలనులకును, వారధిః - సముద్రునికిని, యీయారిన్ని విషధరశబ్దమునకు చెల్లును.

(వివిధశబ్దభేదః)

శ్లో॥ వివిధంచిత్రవర్ణంచ బహూరూపబహూక్రమాత్॥

టీక॥ చిత్రవర్ణః - నానావర్ణములకును, బహురూప" బహురూపములకును, బహుక్రమాత్" అనేకక్రమములకును, యీ [illegible]న్ను వివిధశబ్దమునకు చెల్లును.

(ధావశబ్దభేదః)

శ్లో॥ ధావోధుకీనపరిజన తీవ్రక్రోధవిభీషణాః॥

టీక॥ దరీణాం ,, పడిగలవానికిని, పరిజనః॥ ప్రజలక్ష్మన్ను, తీవ్ర ,, తక్ష్ణమైన, క్రోధ॥ కోపముకును, భీషణః॥ భయానకును, యీరెన్ను ధావశబ్దము నకు చెల్లును.

(దివ శబ్దభేదః)

శ్లో॥ దివాంతిరిక్షంభువనం। భవనాహివిహంగమః॥

టీక॥ అంతరిక్ష- ఆకాశమునకును, భువనః-లోకముకును ॥ భవనః-యింటికిని, అహి-శేషువుకును; విహంగమః॥ పక్షులకును,యీరెన్ను దివశబ్దమునకు చెల్లును॥

విజ్ఞాన శబ్దభేదః

శ్లో॥ విజ్ఞానాబ్జభవో దేవో దేవతత్వార్థభావనః।

టీక॥ విజ్ఞాన- విజ్ఞానముకును, అబ్జభవః - బ్రహ్మకును, దేవ - దేవతులకును, తత్వార్థభావనా - తత్వార్థములను తెలుసుకొనుటకును యీ 4.ను విజ్ఞానశబ్దమునకు చెల్లును.

(స్వాయంభువ శబ్దభేదః)

శ్లో॥ స్వయంభూశంబురానంత। బ్రహ్మావిష్ణుసమీరణః।

టీక॥ శంభుః- ఈశ్వరునకును, అనంత—ఆదిశేషువుకును, బ్రహ్మ-బ్రహ్మకును, విష్ణు- శ్రీమహావిష్ణుదేవునకును, సమీరణః—వాయుదేవునకును; యీ 5 స్వయంభువశబ్దమునకు చెల్లును.

గోత్రశబ్దభేదః

శ్లో। గోత్రేగోత్రకులశైలా ఆకాశేరసనేధనః।

టీక॥ గోత్రా-కుటుంబములకును, శైలా – కొండలకును, కులా –కులము నకును, ఆకాశే= ఆకాశమునకును, రసనే – జిహ్వకును, ధనుః – వింటికిని, యీ7న్ను గోత్రశబ్దమునకు చెల్లును.

అచల శబ్ధభేదః

శ్లో॥ అచలాచలలోకానాం బ్రిహ్మావిష్ణుమహేశ్వరః।

టీక॥ అచలా- కొండలకును, లోకానాం- లోకములకున్ను, బ్రిహ్మ - బ్రిహ్మకును, విష్ణుః= శ్రీమహావిష్ణువుకును, మహేశ్వరః= యీశ్వరునకును యీ5న్ను, అచలశబ్దమునకు చెల్లును.

(అమృతశబ్ధభేదః)

శ్లో॥ అమృతేఅమృతంక్షీరం మోక్షంబూచిరజీవనః।

టీక॥ అమృతే= అమృతమునకున్ను, అమృత- చావనివానికిని, క్షీరం= పాలకును, మోక్షః= మోక్షమునకును, అంబు– ఉదకమునకును, చిరజీవనః= చిరాయువుగలజీవులకును, యీ7న్ను, అమృతశబ్దమునకుచెల్లును.

(వనశబ్ధభేదః).

శ్లో॥ వనారణ్యాజలానాంచ। వానప్రిస్తమృగాదిషు॥

టీక॥ అరణ్యా- అడవికిన్ని, జలనాం- ఉదకమునకును, వానప్రిస్థః– కుటుంబసహితముగా వనమందుండేవానికిని, మృగాదిషుః=మృగములకును,యీ4న్ను వనశబ్దమునకుచెల్లును.

(భువనశబ్ధభేదః)

శ్లో॥ భువనేభువనంవారీ ఆకాశేస్వర్గమందిరే॥

